తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
23 సెప్టెంబర్ 2025



# రౌడీ శివారెడ్డి మేడిపల్లి సీఐ మెహర్బానీ

## భూ కబ్జా వ్యవహారంలో వత్తాసు పలుకుతున్న ఖాకీ



- బాధితులు ఫిర్యాదు చేసినా రాయలసీమ రౌడీకే మద్దతు
- ఆమ్యామ్యాలు పుచ్చుకొని అధికారుల అనుమతులు
- ఓ చిత్రంలోని సన్నివేశాలను ప్రతిబింబిస్తున్న ఘటన

*రౌడీ శివారెడ్డి.. ఈ పేరు ఓ తెలుగు చిత్రంలో ఎంతో పాపులర్ అయిన పాత్ర..! అందులో రౌడీ శివారెడ్డి రాజకీయంలోకి ప్రవేశిస్తాడు, ఇక్కడి వీర శివారెడ్డి మాత్రం ఏకంగా పోలీసులనే ఆటాడిస్తాడు. భూ కబ్జాలకు పాల్పడడమే గాక బాధితులను తీవ్రస్థాయిలో బెదిరింపులకు గురిచేస్తూ.. సదరు చిత్రంలోని సన్నివేశాన్ని నిజజీవితంలో ఆవిష్కరిస్తున్నాడు. మరి ఈ రౌడీ వీర శివారెడ్డి కథేంటో తెలుసుకుందాం..!*

**మేడిపల్లి, సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**

తమకు చెందిన స్థలంలో ఇతరులు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తే కనీసం పట్టించుకోవడంలేదని బాధితులు వాపోతున్నారు. పైగా అవతలి వారికే పూర్తి మద్దతు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా మేడిపల్లి సిఐ కనుసన్నల్లో జరుగుతుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 51/అ%ూ%లో అనిల్ సింగ్, డీ.వీరాచారి, మోహన్ రెడ్డి, తోటకూర చందర్ యాదవ్, వెంకటచారి అనే వ్యక్తులు 2017లో భూమి పట్టదారులైన ఆశన్న, ఉశన్న, వడ్డెన్నల ద్వారా 30 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోని అప్పటి నుండి కాంపౌండ్ వాల్ నిర్మాణం, విద్యుత్ మీటర్

6లో..





## రైతులకు అందుబాటులో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు

- వ్యవసాయ శాఖ పథకం కింద పెద్దనందిగామా, పర్సాపూర్ గ్రామాల ఎంపిక
- సబ్సిడీ, ఉచిత విత్తనాలతో రైతులకు ప్రయోజనం
- మట్టి నమూనా, ఎఫ్‌పీఓ సభ్యత్వం తప్పనిసరి

6



## పాత కక్షలతోనే మహిళా దారుణ హత్య

- నిందితుడి వద్ద నుంచి గొడ్డలి, 3 తులాల పుస్తెల తాడు, 1.2 తులాల బంగారు నల్లపూసల దండ, టీవీఎస్ మోటారు సైకిల్‌ను స్వాధీనం
- నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలింపు
- పట్టణ సీఐ సంతోష్ కుమార్

హయత్ నగర్ బంజారా కాలనీలో

## తగ్గని వరద నీరు



బోట్ల సహాయంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

6

జూబ్లీహిల్స్ సర్కిల్ -18 ఏసీపీగా

## తల్లోజు రమేష్ కుమార్

### నూతనంగా బాధ్యతలు స్వీకరణ

- అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- గత ఏసీపీ ఇంజ శ్రీనివాస్‌పై బదిలీ వేటు






6

## దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజ లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు



**ఉప్పల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ మహంకాళి దేవాలయం,పోచమ్మ దేవాలయం లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో ఉప్పల్ మహంకాళి దేవాలయం చైర్మెన్ తెల్కల మోహన్ రెడ్డి ,ఈగ ఆంజనేయులు ,భాస్కర్ ,గుమ్మడవెల్లి కృష్ణ, మంద మురళి కృష్ణారెడ్డి, అన్నపు రెడ్డి కృష్ణారెడ్డి, కన్యమైన నరేష్, షాగా శేఖర్ ,కర్ణ ముదిరాజ్,గొరిగ బీరప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది



**ఉప్పల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన వికలాంగుల క్రీడోత్సవాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, హైదరాబాద్లో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. వికలాంగులు అన్ని రంగాల్లో రాణిస్తారని, ఈ క్రీడా పోటీలే దానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## జలపాతంలో యువకుడు గల్లంతు



**ఉప్పల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** ఉప్పల్ కి చెందిన బీటెక్ విద్యార్థి మహ అశ్విన్, ములుగు జిల్లాలోని బొగత జలపాతం వద్ద విహారయాత్రకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. ఈ విషాద సంఘటన పండుగపూట చోటు చే సుకుంది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సంఘటనా స్థలాని కి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కాత్యాయని దేవి రూపంలో అమ్మవారు

**కేశంపేట, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ శివాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. శరన్నవరాత్రుల్లో భాగంగా మూలవిరాట్ అమ్మవారు మొదటి రోజు శ్రీ కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. గ్రామ ప్రజలు, మహిళలు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.



## గ్రామాల్లో నెలకొన్నసమస్యలు పరిష్కరించడం కేవలం బిజెపితోనే సాధ్యం

- దేవనూరు మాజీ సర్పంచ్ బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శివకుమార్

**తాండూరు సెప్టెంబర్ 22(జనంసాక్షి):** గ్రామాల్లో నెలకొన్నసమస్యలు పరిష్కరించడం కేవలం బిజెపితోనే సాధ్యమనిదేవనూరు మాజీ సర్పంచ్ బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శివకుమార్. పేర్కొన్నారు. సోమవారం మాజీ సర్పంచ్ శివకుమార్ఆధ్వర్యంలో దేవనూరు దేవల తండాలో నూతన బోరు కి శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 17 దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా15 రోజుల సేవ పక్షం కార్యక్రమాల్లో భాగంగా సోమవారం యాలాల మండలలానికి సంబందించి దేవనూర్ గ్రామం నుండి దేవుల తండా గ్రామపంచాయతీగా కొత్త గ్రామంగా ఏర్పాటు కావడంతో అక్కడ నీటి సమస్య ఏర్పడింది .సమస్య తెలుసుకొని మండల అధ్యక్షులు ఆకుల శివకుమార్ ఆధ్వర్యంలో కొత్త బోరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా.ఆయన మాట్లాడుతూ దేవులా తండాలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కావడం అలాగే మొదటిసారిగా ఎంపీ లార్డ్స్ తో బోర్ వేయడంతో తండాకు చెందిన సీనియర్ నాయకుడు కిషన్ నాయక్ మరియు తండాలో ఉన్న కార్యకర్తలు తండావాసులు ఆనందం వ్యక్తపరచారు. దీనికి ముఖ్య పాత్ర పోషించిన భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీపీ జిల్లా కన్వీనర్ బాలేశ్వర గుప్తా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు .ఎంపీ లాడ్స్ తీసుకురావడం వలన మండలంలో ఉన్న 7 గ్రామపంచాయతీలో



ఏడు బోర్లు వెయ్యడం ప్రతి గ్రామపంచాయతీలో విజయవంతం గా నీళ్లు పడడం శుభ సూచికం అని మండల అధ్యక్షుడు ఆనందం వ్యక్తపరిచారు. అలాగే ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవుల తండా గ్రామ యువ నాయకుడు అంగోత్ కిషన్ నాయక్ , జిల్లా ఎస్టీ మోర్చా రమ్య నాయక్ , దేవనూర్ సీనియర్ నాయకులు గుడ్ల చంద్రయ్య, మోహన్ నాయక్ , టాకర్య నాయక్ , దేవనూర్ యువ నాయకుడు నరేందర్ గౌడ్, శ్రీను నాయక్, గోవింద్ నాయక్, తండా కార్యకర్తలు తండా వాసులు పాల్గొన్నారు.

# ప్రేమ్ కుమార్ సేవలు అభినందనీయం

### మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

**కేశంపేట, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** గ్రామంలో యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామ మహిళలకు బీఆర్ఎస్ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై మహిళలు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణా సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపు లభించిందని అన్నారు. మాజీ సీఎం కెసిఆర్ రాష్ట్ర ఆడపడచులు బతుకమ్మ పండుగ వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారన్నారు. గ్రామంలో మహిళలకు చీరలను అందించిన ప్రేమ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మి నారాయణ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంజి రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



మురళీధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ గౌడ్, నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, జమాల్ ఖాన్, నవీన్ కుమార్, జగన్ మోహన్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజ్ గౌడ్, లక్ష్మి నారాయణ, బీరప్ప, కోటిశ్వర్, యాదయ్య, సాజిత్, శ్రీనివాస్, తోట వెంకటేష్, మురళీ మోహన్, ఉదయ్ కుమార్ గౌడ్, దశరద్, గణేష్ గౌడ్,లక్ష్మయ్య, రాం రెడ్డి, కుమార్ గౌడ్, రామకృష్ణ, సుధాకర్, శ్రీకాంత్, అరవింద్, అసిఫ్, గోపాల్, రామకృష్ణ, నాగేష్, మాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులులోంక నరసింహులు.



**తాండూరు సెప్టెంబర్ 22(జనంసాక్షి):** అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ యువనాయకులు లోంక నర్సింలు కోరారు. సోమవారం తాండూర్ పట్టణం ఎం సి హెచ్ ఆసుపత్రి ప్రాంగణంలోని అంభభవాని మాత ఆలయంలో లొంక నర్సింలు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చి రోగుల పట్ల అమ్మవారి కరుణ కటాక్షాలు నిండుగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు సందర్భంగా అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరిగిందని వెల్లడించారు.ఈ పూజా కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్, పెద్దేముల్ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మహేష్, ఎల్.ఎన్.ఆర్ యువసేన సభ్యులు కృష్ణ, సంగు ,వెంకట్ తదితరులు ఉన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

- ఏసీపీ కేవి పి.రాజు
- యాచారం లో షైన్ ఆన్ కార్ వాష్ సెంటర్ ను ప్రారంభం

**యాచారం,సెప్టెంబర్ 22(జనంసాక్షి):** యాచారం మండల కేంద్రంలో శ్రీ షైన్ ఆన్ కార్ వాష్ సెంటర్ ను ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని, స్వశక్తితో ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఏ ఏ రంగాల్లో ప్రావీణ్యం ఉందో ఆయా రంగాల్లో ముందుకు వెళ్తే ఫలితాలు సులభంగా అందుకోవచ్చన్నారు. శ్రీ షైన్ ఆన్‌కార్‌వాష్ సెంటర్ యజమాని భూపతి శివను అభినందించారు.



# నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి విజయ హై స్కూల్ విద్యార్థి

**కాప్రా, సెప్టెంబర్ 22 (జనంసాక్షి ) :** నీట్-2025 ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన విజయ హై స్కూల్ విద్యార్థి, పాఠశాల ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు, ప్రమీలల కుమారుడు దేవినేని వెంగన్ శ్రీనివాస్ సాధించారు. విజయ హైస్కూల్లో ఉత్తమ విద్యను అభ్యసించి 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తీర్ణత చెందాడు. అనంతరం ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత చెంది, ప్రస్తుతం నీట్-2025లో ఉత్తమర్యాంక్ సాధించి గాంధీ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన తరుణంలో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ పూర్వవిద్యార్థి దేవినేని వెంగన్ శ్రీనివాస్ ను అలా కరస్పాండెంట్ కొప్పు నూరి రాజేశ్వర్, శ్రీనివాసులు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ మాట్లాడుతూ.. విజయ హైస్కూల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రతిభా పాటవాలతో అత్యున్నత స్థానం సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొప్పునూరి వీణ, ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.లో ఉత్తమ ర్యాంకు సాధించి అద్భుత ప్రతిభను కనబరిచి గాంధీ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన కాప్రా విజయ హైస్కూల్ పూర్వవిద్యార్థి దేవినేని వెంగన్ శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం వెలువడిన నీట్-2025 ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన పాఠశాల ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు, ప్రమీలల కుమారుడు దేవినేని వెంగన్ శ్రీనివాస్ విజయ హైస్కూల్లో ఉత్తమ విద్యను అభ్యసించి 2022-23




విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తీర్ణత చెందాడు. అనంతరం ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత చెంది, ప్రస్తుతం నీట్-2025లో ఉత్తమర్యాంక్ సాధించి గాంధీ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన తరుణంలో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ పూర్వవిద్యార్థి దేవినేని వెంగన్ శ్రీనివాస్ ను జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ మాట్లాడుతూ.. విజయ హైస్కూల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రతిభా పాటవాలతో అత్యున్నత స్థానం సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ కొప్పునూరి వీణ, ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి , ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# రాజేష్ నగర్ కాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిదిగా పాల్గొన్న మాజి మేయర్ అజయ్ యాదవ్



**బోడుప్పల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ రాజేష్ నగర్ కాలనీ ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవానికి నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, స్థానిక మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం శివదుర్గ కాలనీలలో 40 లక్షల నిధులతో నూతన డ్రైనేజీకి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతికాలంలోనే ఒకటవ డివిజన్ వేగంగా అభివృద్ధి చెందిందన అన్నారు.ఈ ప్రాంతం ప్రజలు నిత్యం కష్టం చేసుకొని కొద్దోగొప్ప కూడబెట్టుకొని ఇంటిని నిర్మించుకున్నారని వారందరికి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన భాద్యత మనపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజి కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,నాయకులు రంగ బ్రహ్మన్న ,కొత్త గోపాల్ గౌడ్,కుర్రి శివశంకర్, ఏర్పుల మహేష్,రాసాల కుమార్ యాదవ్,బింగి శ్రీకాంత్,గండు హరీష్,బింగి యోగేష్ యాదవ్,వివిధ కాలనీల ప్రెసిడెంట్,స్థానిక మహిళలు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో యాచారంలో స్వచ్ఛ భారత్



**యాచారం, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** సెప్టెంబర్ 17 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం యాచారం ప్రభుత్వ ఆస్పత్రిలో పరిసరాలు శుభ్రం చేశారు. ఆస్పత్రి నీళ్ల ట్యాంక్ ను కడిగి, ఆస్పత్రి ఆవరణంలో ఉన్నా చెత్త, చేదారాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశాభివృద్ధి తో పాటు, దేశ శుభ్రత ఎంతో ప్రధానమైన విషయం గా పరిగణలోకి తీసుకొని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, బీజేపీ సీనియర్ నాయకులు గోగికర్ రమేష్, ఆంబోజి జగదీష్ యాదవ్, రాయికంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్, నారి మల్ల రమేష్, గొరిగే బీరప్ప, పుప్పాల శాంతి కుమార్, నడికుడి కృష్ణ, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, పల్లపు రవి, పల్లపు విజయ్, జపాల శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**హయత్ నగర్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాంపస్‌లో క్రమశిక్షణ, సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రాముఖ్యతపై వారు తెలిపారు. ర్యాగింగ్‌లో పాల్గొనడం వల్ల కలిగే చట్టపరమైన నిబంధనలు, శిక్షలు, పరిణామాల గురించి విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే కళాశాల అధికారులకు, పోలీసులకు నివేదించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమం లో హయత్ నగర్ డి ఐ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ



**కొడంగల్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** కోడంగల్ మండలంలోని పెద్దనందిగామ గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పథకం కింద రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతు సోదరులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి అధిక దిగుబడిని సాధించాలి అన్నారు.నూనెగింజల ఉత్పత్తి పెరగడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది అని సూచించారు. ఏడీఏ శంకర్ రాథోడ్ ఏవో తులసి , ఏఈఓ లు అశ్విని, సుమ, రాజు, ఐసాక్ హెరాల్డ్, శ్రీపతి రైతులకు సరైన సాగు పద్ధతులు, ఎరువుల వినియోగం, పంట సంరక్షణ విధానాలపై అవగాహన కల్పించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ఉద్దేశించి, అందించిన విత్తనాలను సమయానికి విత్తి, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి అధిక ఉత్పత్తి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డేవిడ్, రైతులు సజీవ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ, మరికొందరు రైతులు పాల్గొని విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం



**కొడంగల్ ,సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** దసరా దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా కొడంగల్ మండలం అంగడి రాయిచూరు గ్రామంలోని ప్రసిద్ధ వీరన్న గుడి ప్రాంగణంలో మొట్టమొదటి రోజు దుర్గమ్మ మాత దుర్గాదేవి అవతారంలో భక్తులకు మహిమాన్వితంగా దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా వేద పండితుల చేత పూజా కార్యక్రమాలు, హెూమాలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించబడినాయి. ఆలయ ప్రాంగణం దివ్య మంత్రోచ్చారణలతో మార్మోగింది. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని అధిక సంఖ్యలో పాల్గొని కోరికలు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు,యువత, పిల్లలు పాల్గొన్నారు.

# మారుతీనగర్ ఘనంగా ఎంగిలిపువ్వుల బతుకమ్మ



**బోడుప్పల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మారుతి నగర్ కాలనీలో ఎంగిలిపువ్వుల బతుకమ్మ సంబరాలను కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు.కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు పెద్ద సంఖ్యలో ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా బతుకమ్మల్ని చేసుకొని ఆడడం జరిగింది.అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు కొన్ని బతుకమ్మల్ని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరిగింది. దానిలో మొదటి బహుమతి సైదమ్మ ,ద్వితీయ బహుమతి మమత,మూడవ బహుమతి దుబ్బాక మంగమ్మ,నాలుగవ బహుమతి లింగమ్మ,ఐదవ బహుమతి శ్రావ్యలు గెలుచుకున్నారు. శుభశ్రీ జ్యువెలర్స్ నాగేశ్వరావు మొదట మూడు బహుమతులు గెలుచుకున్న వారికి గిఫ్ట్ ఓచర్సు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పాండురంగ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజు,ట్రెజరర్ సతీష్,వైస్ ప్రెసిడెంట్ ఎన్. సృజన,బీరప్ప,సంజీవ రెడ్డి,చీఫ్ అడ్వైజర్ నారాయణ రెడ్డి,సహాయ కార్యదర్శులు ఏవి వెంకటేశ్వర్లు,నాగరాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు అభిలాష్ రెడ్డి,సంతోష్ నాయక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**కాప్రా (జనంసాక్షి):** దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కాప్రా బంజారా కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గాదేవినీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ దంపతులుదుర్గా దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఠ ల్ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో వర్ధిల్లాలని అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలని అమ్మవారి అన్నారు.

## అంబేద్కర్ సంఘం భవన నిర్మాణం కోసం విధుల మంజూరుకు సహకరించిన హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలో అంబేద్కర్ సంఘం భవన నిర్మాణం చేయుట కొరకు స్థానిక నాయకులు గత వారం క్రితం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి కొలను హనుమత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి భవన నిర్మాణ సమస్య పరిష్కరించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన కొలన్ హనుమంత్ రెడ్డి వెంటనే అంబేద్కర్ సంఘం భవన నిర్మాణం పనులు కొనసాగించేందుకు మొదట 9 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా మొత్తం బిల్డింగ్ నిర్మాణం కోసం మరల సోమవారం మరో 21 లక్షల రూపాయలు మంజూరు చేసి స్థానిక నాయకులకు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో అట్టి మంజూరు పత్రాన్ని స్థానిక నాయకులతో కలిసి లద్ధిపీర్ల నర్సింగ్ గౌడ్ నేతృత్వంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కి అందజేశారు. టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్ ఎల్.నర్సింగ్ గౌడ్ .ఏ.ముత్యంరెడ్డి జై.మల్లేష్ యాదవ్ కె.శ్రీనివాస్ కే.శేషు కుమార్ తీ.లక్ష్మణ్ డి.వీరస్వామి అంబేద్కర్ సంఘం సభ్యులు కలవడం జరిగింది.

## స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలి

**- రాజు నాయక్**

**యాచారం,సెప్టెంబర్ 22, (జనంసాక్షి):** యువత స్వయం ఉపాధితో అభివృద్ధి దిశగా నడవాలని నంది వనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలోని భూపతి గ్రాండ్ హోటల్ ఎదురుగా బెల్లం చాయి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ షైన్ ఆన్ కార్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవానికి రాజు నాయక్ హాజరైనారు. సందర్భంగా రాజు నాయక్ మాట్లాడారు.. యువత నిరంతరం ఉపాధి పొందుతూ స్వయం గా స్వశక్తితో అభివృద్ధి పదంలో నడవాలి అన్నారు. యువత స్వయం ఉపాధి కోసం వారి అభివృద్ధి కోసం నిరంతరం తన సహాయ సహకారాలు తనవంతుగా ఎల్లప్పుడూ అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ శివ ప్రసాద్ ప్రణతి, తల్లిదండ్రులు సువర్ణ బుగ్గరాములు, బంధుమిత్రులు లు తదితరులు పాల్గొన్నారు





**నిజాంపేట్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఇటీవల కొంత అస్వస్థకు గురై ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహానికి తిరిగి రావడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లద్ధిపీర్ల నర్సింగ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.

# అక్రమాలకు పాల్పడుతున్న నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలి

- **శామీర్ పేట్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి**



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో ప్రెస్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న నకిలి విలేకరులపై చర్యలు తీసుకోవాలని శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్ లు పోలీసులను కోరారు. సోమ వారం రోజు శామీర్ పేట్, జినోమ్ వ్యాలీ పోలిసు స్టేషన్లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఉమ్మడి శామిర్ పేట్ మండలంలో నకిలి రిపోర్టర్లు గా చెలమణి అవుతు ప్రజలను బెది రింపులకు పాల్పడుతు డబ్బులు వసూలు చేస్తు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని,రిపోర్టర్ల మని చెప్పుకుంటు తిరు గుతున్న వారు "పని చే స్తున్న సంస్థ ఐడి కార్డు, ఎంప్యానల్ సర్టిఫికెటు, ఆర్ ఎన్ ఐ నెంబరులు లేకుండా ఫీల్డ్ లో తిరుగుతున్నారు. మరి కొందరు వారి పరిధులు దాటి యదేచ్చగా జర్నలిస్టుల ముసుగులో తిరుగుతు వారి వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు వేసు కొని అక్రమాలకు పాల్పడుతున్నావారిని శిక్షించా లని కోరారు. వీరందరిని కట్టడి చేయ్యాలని కోరుతు చట్ట పరమైన నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా మని ఇందుకు మాప్రెస్ క్లబ్ సహకారం పూర్తిగా అందిస్తామని పేర్కొన్నా రు.నకిలీ విలేకరులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ప్రెస్ క్లబ్ సభ్యులకు పోలీసులకు హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వెంకట్ రెడ్డి, గిరిప్రసాద్, శేఖర్,చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లపై పని భారం తగ్గించాలి

- **ఎంసి మండల ఆశా కన్వీనర్ కవిత**




**శామీర్ పేట్ (జనంసాక్షి):** మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కవిత అధ్యక్షతన సోమవారం రోజు ధర్నా నిర్వ హించడం జరిగింది. అనంతరం ఆశ కన్వీనర్ కవిత మాట్లాడుతూ..ఆశా వర్కర్లతో ఆన్లైన్ పని చేయించకూడదని పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న ఎల్సిడిసి సర్వే అమౌంటు, ఎల్డర్లి కేర్ ట్రైనింగ్ ఇన్సెంటివ్ అడల్ట్ బిసిజి సర్వే ఇన్సెంటివ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 18000 ఇవ్వాలని ఆశల సమస్యలు పరిష్కరించాలని కోరుకు ంటూ ధర్నా నిర్వహించడం జరిగిందన్నా రు.ఏ జిల్లాలో లేని విధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఆశాలతోటి ఆన్లైన్ పని చేయించడం జరుగు తుంది. ఈ పనిభా రాన్ని తగ్గించమని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఇది ఆశలే చేయ్యాలని కమిషనర్ చెప్తున్నారని ఆన్లైన్ వరకు చేయ్యని యెడల ఆశాలను విధుల నుంచి తొల గిస్తామని వారితో టీకాలు వేయమని అధికారులు బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మాతా శిశు ఆరోగ్యం కోసం ఆశలను నియమించడం జరిగింది. ఇప్పుడు ప్రతి సర్వేకు ఆశల్ని విని యో గించుకుంటున్నారు అయినప్పటికీ ప్రజారోగ్యం కోసం ఆశా కార్యక ర్తలు తలవొగ్గి ఎన్నో సర్వేలు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది. ఇదే పని తలబారం అనుకుంటే ఇప్పుడు గత రెండు సంవ త్సరాలుగా ఆన్లైన్ పని భారం కూడా ఆశాలపైనే వేస్తున్నారు వీరికి దానికి సంబంధించిన టాబ్స్ స్మార్ట్ ఫోన్స్ నెట్ సౌకర్యం ఇలాంటివేవీ ఇవ్వ కుండానే పనిచేయ్యడం ఎంతవరకు సభబని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఎన్ని సర్వేలు ఇన్సెంటివ్ లేకపోయినా చేసినప్పటికీ అధికారులు వాటిని గుర్తు పెట్టుకో వడం లేదు ఇప్పుడు ఆన్లైన్ పని చేయనన్ని చెప్పడంతో అధికారులు ఆశాల ను మీరు ఏం పని చేస్తున్నారంటూ కించపరుస్తున్నా రు. దయచేసి అధికారు లు ఈ బెదిరింపులు మానుకుని ఆశల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని పాపులే షన్ కి తగ్గట్టుగా స్టాఫ్ ని ఇవ్వమని అడగా లని ఎవరి స్థాయిని బట్టి వాళ్లకు ఆ పనులు కేటా యించాలని డిగ్రీలు చదువుకుని కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న వ్యక్తులు చేయాల్సిన పనుల్ని పనికి పారితోషికం పేరుతో నియమించుకున్న ఆశాలతో చేయించడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని ఆశల్ని ఆన్లైన్ తొలగించాలని కోరుకుంటున్నాము అని కోరారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి పిహెచ్ సి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## క్రీడా మైదానాన్ని కబ్జా కోరులనుంచి విముక్తి కల్గించాలి

- **జగ్గంగూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి**

**శామీర్ పేట్ (జనంసాక్షి):** జగ్గంగూడలో ఉన్న క్రీడా మైదానంను కబ్జా కోరుల కోర్టు కేసును వేకెట్ చేయించి ప్రజలకు మేలు చెయ్యాలని జగ్గంగూడ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం రోజు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జగ్గంగూడ క్రీడా ప్రాంగణం సంబంధించిన కోర్టుకేసు స్టే వేకెట్ చేపించి గ్రామ మహిళలకు బతుకమ్మలు ఆడుటకు,యువకులు క్రీడలు ఆడుకోవడానికి అందుబాటు లోకి తీసుకు రావాలని అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాకి గ్రామ ప్రజలు వినతి పత్రం అంద జేశారు. మూడుచింతల పల్లి ఎమ్మార్వో వెంకట్ నర్సిహ్మారెడ్డికి, మునిసిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు గూడ భూపాల్ రెడ్డి, తోకల అనిల్ రెడ్డి, తోకల ధర్మ రెడ్డి,చందుపట్ల రాజిరెడ్డి, జింకల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## బారాది లావణ్యకు డాక్టరేట్



**శంకర్ పల్లి సెప్టెంబర్ 22(జనంసాక్షి):** శంకర్ పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్య కు గణిత శాస్త్రంలో డాక్టరేట్ పొందారు.ఆంధ్ర ప్రదేశ్ లోని భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రకటించినందుకు గాను ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆమె ప్రస్తుతం బేగంపేటలోని సెంట్ ఫ్రాన్సిస్ డిగ్రీ మరియు పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు.డాక్టరేట్ పొందినందుకు శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

# నవరాత్రి ఉత్సవల్లో పట్నం సునీత మహేందర్ రెడ్డి సందడి

**తాండూరు సెప్టెంబర్ 22(జనంసాక్షి):** నవరాత్రి ఉత్సవల్లో భాగంగా తాండూర్ నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షులు పునీత్ కుమార్ ఆహ్వానం మేరకు సోమవారం నగరేశ్వర దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు కొత్రిక నాగ లక్ష్మి, కార్యదర్శి మంకాల్ స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించుకున్న పూజా కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ అనురాధ నివాసంలో తాండూరు పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మాజీ కౌన్సిలర్ పరిమళ, తదితర ముత్యయిదువులతో కలిసి తొమ్మిది రకాల మట్టిగాజులు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,నగరేశ్వరా దేవాలయం చైర్మన్ దాదాపురం సతీష్,మాజీ మున్సిపల్ చైర్మన్ తాటికొండ స్వప్న పరిమల్ గుప్తా,మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్రిక విజయ లక్ష్మి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవీందర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి శ్రీనివాస్,సంఘ సభ్యులు కట్కమ్ వీరేందర్, బిర్కెట్ రఘు, సంకేత్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## పండగ కానుకగా 25 లక్షల ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు

- హర్షం వ్యక్తం చేసిన నాయకులు వైభవ్ రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** 25 లక్షల ఉచిత ఎల్పిజి కలెక్షన్లు మహిళల ఆరోగ్యం గౌరవానికి గొప్ప వరమని భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు డా.మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందించిన శుభవార్త పట్ల చేవెళ్ల భారతీయ జనతా పార్టీ యువనేత, సామాజిక సేవకుడు మల్గారి వైభవ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ...దేశంలోని మహిళల సౌఖ్యానికి, ఆరోగ్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పీఎం ఉజ్జ్వల యోజన పీఎంయువై కింద కొత్తగా 25 లక్షల ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించడం మహిళా శక్తికి గొప్ప వరం అన్నారు. ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా కనెక్షన్ల మొత్తం సంఖ్య 10.60 కోట్లకు చేరుతుందని తెలిపారు. మహిళలు పొగరహిత వంటగదుల్లో సురక్షితంగా వంట చేయగలిగేలా ఉజ్వల యోజన ఎంతగానో సహకరిస్తోందని ఇది కేవలం వంట గ్యాస్ పథకం కాదని, మహిళల ఆరోగ్యం, గౌరవం, సాధికారతకు ప్రధాన మంత్రి అందిస్తున్న ఒక మహత్తర బహుమతి అన్నారు. ప్రధాని మోదీ మహిళలను దుర్గా దేవిలా కొలుస్తారనడానికి ఇదే నిదర్శనం అని వైభవ్ రెడ్డి తెలిపారు. ఇకపై ప్రతి పేద కుటుంబ వంటగది వెలుగులు నిండుతుందని, కేంద్రం తీసుకుంటున్న ఈ నిర్ణయం పేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## తల్లిదండ్రులను హతమార్చిన కొడుకు రెస్ట్

**మల్కాజిగిరి, సెప్టెంబర్22 (జనంసాక్షి):** కన్నవారిని విచక్షణారహితంగా కర్రతో కొట్టి చంపిన నిందితుడిని నేరెడ్ మెట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారని సిఐ సందీప్ కుమార్ తెలిపారు. స్థానికులు పోలీసుల వివరాల ప్రకారం. సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రాజయ్య (78) లక్ష్మి (65) భార్యాభర్తలు వీరికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె, రెండవ కుమారుడు శ్రీనివాస్ (35) ఇతనికి కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మద్యానికి బానిసై ప్రతిరోజు భార్యతో గొడవ పడుతుండడంతో విసిగిపోయిన ఆమె భర్తను వదిలి వెళ్ళిపోయింది. అప్పటినుండి తల్లిదండ్రులతోనే ఉంటున్నాడు. భార్య వదిలి వెళ్ళడంతో అతను మరింత మద్యానికి బానిసై అనారోగ్యానికి గురై మానసిక స్థితి కోల్పోయాడు. దీంతో తల్లిదండ్రులు ఎర్రగడ్డలోని మానసిక హాస్పిటల్ కు తరలించారు. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన తను అతిగా మద్యం సేవిస్తూ ఉండేవాడు. ఆదివారం రాత్రి మద్యం తాగి వచ్చి తల్లిదండ్రులతో గొడవపడ్డాడు, ఈ క్రమంలో వారిని విచక్షణ రైతంగా కర్రతో కొట్టి చంపాడు. స్థానికులు అతని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. నిందితుడికి గంజాయి సేవించే అలవాటు ఉందని స్థానికులు తెలిపారు. నిందితుడి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని సిఐ తెలిపారు.



## ప్రకృతితో లభించే పూలను పూజించే గొప్ప సాంస్కృతి మన తెలంగాణ సొంతం

- రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వప్న సతీష్



**మొయినాబాద్ సెప్టెంబర్ 22(జనంసాక్షి):** ప్రకృతితో లభించే పూలను పూజించే గొప్ప సాంస్కృతి మన తెలంగాణదని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వప్న సతీష్ పేర్కొన్నారు. ఆదివారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ తన సొంత గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను తోటి మహిళలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాలలోని మహిళ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నారీమణులు, యువతులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఊరువాడ గల్లి తేడా లేకుండా ఎటు చూసినా బతుకమ్మ పాటలతో ఘల్లు ఘల్లున మారుమోగాయి. హిమాయత్ నగర్ గ్రామంలో అంబరానంటిన సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నలు పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినియోగదారుల పట్ల సహనంతో మెలగాలి

- వికారాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్
- మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 22(జనంసాక్షి):** వినియోగదారుల పట్ల సహనంతో మెలగాలని మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్. మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తాండూర్ పట్టణం గాంధీ చౌక్ లో సాయి వైభవ్ ఫ్యాషన్స్ 1గ్రామ్ గోల్డ్ జ్యువలరీ షోరూం ను వికారాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్. మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ స్వయం ఉపాధి నిర్ణయం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వ యకర్త కరణం పురుషోత్తం రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తాటికొండ స్వప్న పరిమల్ గుప్తా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీదర్ రాజశేఖర్, అబ్దుల్ ఖవి, యువ నాయకులు బిర్కెట్ రఘు,పునీత్ కుమార్ దుకాణం యజమాని బ్రహ్మాచారి ,పాల్గొన్నారు.

## నేడు తాండూర్ మాతా శిశు ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- తాండూర్ డిప్యూటీ డియం హెచ్ ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్



**తాండూరు సెప్టెంబర్ 22(జనంసాక్షి):** తాండూర్ పట్టణ శివారులోని ప్రభుత్వ మా త శిశు ఆసుపత్రిలో స్వస్తునారి స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డియం హెచ్ ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తాండూర్ పట్టణ శివారులోని మాతా శిశు ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాలు వచ్చేనెల అక్టోబర్ 2 వరకు కోనసా గుతాయని వేల్లడించారు. మహిళా ఆరోగ్య రక్షణ కోసం ఈ పథకం ప్రారంబి,ంచడం జరుగుతుందని తెలిపారు. మహిళలు వ్యక్తి గత ఆరోగ్యం ఒపీ నమోదు, ఆర్‌బిఎస్ కే ఆరోగ్య శ్రీ ల్యాబ్ రోగనిరోధకత ఎన్ టి ఈ పి (క్షయ,) లెప్రసీఎన్ సీడీ, ఈ ఎన్ టీ వైద్యులు అందుబాటులో ఉంటారు.

## సీనియర్స్ వేదింపులతో బీటెక్ విద్యార్ది ఆత్మహత్య

- బార్‌లో 10 వేల బిల్ కట్టాలని ఒత్తిడి
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మేడిపల్లి పోలీసులు



**బోడుప్పల్ సెప్టెంబర్ 22(జనంసాక్షి):** సీనియర్స్ వేదింపులతో బీటెక్ విద్యార్థి ఆత్మ హత్య చేసుకున్న ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారపల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు,తోటి విద్యార్దులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు కు చెందిన జాదవ్ సాయి తేజ నార పల్లిలోని సిద్దార్ద ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ ఫస్ట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. సీనియర్లు మద్యం తాగించాలని బలవంతంగా వారితో పాటు సాయి తేజని బారుకు తీసుకు వెళ్లి సీనియర్లు ఫుల్‌గా తాగారు. అనంతరం 10 వేల రూపాయల బిల్లు కట్టాలని సాయితేజపై ఒత్తిడి చేయడంతో సీనియర్ల వేధింపులు తట్టుకోలేక నారాపల్లిలోని మధు బాయ్స్ హాస్టల్‌లో తన రూమ్ లో మనస్థాపం చెంది ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ నిర్వాహకులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సీనియర్లు ర్యాగింగ్ చేయడం వల్లే సాయి ఆత్మహత్య చేసుకున్నాడని తోటి స్నేహితులు మేడిపల్లి పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి ఆత్మహత్యకు గల కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దర్నా చేశారు.

## బతుకమ్మ పండుగకు ఏలాంటి లోటుపాట్లు జరుగకుండా చర్యలు తీసుకోవాలి

- తుంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి

**శామీర్ పేట్ (జనంసాక్షి):** తుంకుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారము రోజున మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి ఆధ్వర్యంలో ఛాంబర్లో అన్ని విభాగాల అధికారులతో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ ఏర్పాట్ల పై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినందున, అట్టి కార్యాచరణ ప్రకారం రోజు వారి పండుగ ఏర్పాట్లు చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతీ తెలిపారు. ఈ సమీక్షా సమా వేశంలో కార్యాలయ మేనేజర్ శ్రావణ్ కుమార్, డిప్యూటీ ఈ ఈ సునీత,టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, జే ఏ ఓ రాకేష్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ కన్నేశ్వర్ రావు, పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ సర్కిల్ -18 ఏసీపీగా తల్లోజు రమేష్ కుమార్

- నూతనంగా బాధ్యతలు స్వీకరణ
- అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- గత ఏసీపీ ఇంజ శ్రీనివాస్‌పై బదిలీ వేటు

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న జూబ్లీహిల్స్ సర్కిల్ 18లో కీలక మార్పు జరిగింది. ఇటీవల జనంసాక్షి ప్రచురించిన కథనాల నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి తగుచర్యలకు ఉపక్రమించారు. అందులో భాగంగా విధుల్లో నిబద్ధత, నిక్కచ్చితనం ఉన్న తల్లోజు రమేష్ కుమార్‌ను జూబ్లీహిల్స్ సర్కిల్ 18 ఏసీపీ (అసిస్టెంట్ సిటీ ప్లానర్)గా నియమించారు. ఈ మేరకు సోమవారం సర్కిల్ 18 కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో గోషామహల్ సర్కిల్ ఏసీపీగా పనిచేసిన తల్లోజు రమేష్ ప్రభుత్వ నిబంధనలు, అధికారుల ఆదేశాలను తూచతప్పకుండా పాటించారు. ఎలాంటి పక్షపాత ధోరణికి తావివ్వకుండా విధులు చేపట్టారు. ప్రస్తుతం సర్కిల్ 18కు బదిలీపై వచ్చిన ఆయన.. గతంలో జరిగిన పొరపాట్లను సవరించి ముందుకు వెళ్తారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే, గత ఏసీపీ ఇంజ శ్రీనివాస్ వచ్చిన ఏడాదిలోపే ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని, అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికినట్టు అధికారులు సైతం గుర్తించినట్టు తెలిసింది. కొన్ని బస్తీలవాసులు ఏసీపీపై నేరుగా ఉన్నతాధికారులకు సంతకాల సేకరణ చేపట్టి ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాలతో ఉచ్చుబిగిసిన ఏసీపీ తప్పించుకునే వీల్లేకుండా పోయింది. జనంసాక్షి కూడా నిర్దిష్టమైన ఆధారాలతో అనేక విషయాలను, ఏసీపీ ఇంజ శ్రీనివాస్ అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చింది. దీంతో ఉన్నతాధికారులు సీరియస్‌గా భావించి ఆయనపై బదిలీవేటు వేశారు. అయితే, ఏసీపీగా ఉన్న సమయంలో ఇంజ శ్రీనివాస్ చేసిన అవినీతి ఆరోపణలను మరిన్ని బయటపెట్టాలని, ఆయన బాధితులను గుర్తించి ఉన్నతాధికారులు వాస్తవాలను తెలుసుకొని శాఖాపరమైన చర్యలు చేపట్టాలని సర్కిల్ 18 పరిధిలోని స్థానికులు కోరుతున్నారు.

అక్రమాలను సహించం : తల్లోజు రమేష్ కుమార్, ఏసీపీ సర్కిల్ 18 ఖైరతాబాద్ జోన్ జూబ్లీహిల్స్ సర్కిల్ 18 ఏసీపీగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన తల్లోజు రమేష్ కుమార్ 'జనంసాక్షి'తో మాట్లాడారు. జూబ్లీహిల్స్ సర్కిల్ 18లో అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని, అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఎంపి నిధులతో రూ.10 లక్షల సిసి రోడ్ల పనులు



**చేవెళ్ల, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** చేవెళ్ల ఎంపి నిధులతో చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామంలో రూ.5 లక్షలు, కిష్టాపూర్ రూ.5 లక్షల నిధులుతో మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమనికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ... సిసి రోడ్డు ఎంపి నిధుల కేటాయించి నందుకు ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనత పార్టీ నాయకులు గుండన్నగారి వెంకట్ రెడ్డి, చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు అత్తేల్లి అనంత్ రెడ్డి, మాజి సర్పంచ్ అమరేందర్ గౌడ్, కుంచం శ్రీనివాస్, గోటూరి శంకర్ గౌడ్, సామ రవీందర్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్ ప్రారంభం

**నల్గొండ, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నల్గొండలోని విద్యుత్ కాలనీ, మరిగూడ వద్ద ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్‌ను ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ జోనల్ హెడ్ మురళీ కృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వెహికల్స్ ఈ ప్రాంతానికి తీసుకురావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ షోరూమ్‌లో కంపెనీ తాజా ఎలక్ట్రిక్ వాహన మోడల్స్ అన్నీ ఉన్నాయన్నారు. ఇందులో ఇటీవల విడుదలైన జెన్-5 450 సిరీస్, ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా మోడల్స్ కూడా ఉన్నాయని చెప్పారు. ఆధునిక డిజైన్‌లో టచ్ స్క్రీన్ ఫీచర్లు, కొత్త రంగులు, మెరుగైన రేంజ్ వంటి అప్‌గ్రేడ్ ఆప్షన్లు కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఓపెనింగ్ సందర్భంగా రూ.18,500/- వరకూ పండుగ ఆఫర్లు, ప్రత్యేక రాయితీలు కలవన్నారు. ఈ కొత్త రిటైల్ షోరూమ్ ప్రారంభం ద్వారా ఏథర్ ఎనర్జీ తెలంగాణలోని నల్గొండ జిల్లా వరకు తన వ్యాపార విస్తరణలో ఒక కీలకమైన మైలురాయిని చేరుకుందన్నారు. ఈ సందర్భంగా వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తేజ పవన్ కుమార్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో మాకు ఒక ఏథర్ షోరూమ్ ఉందన్నారు. మా పని తీరు నచ్చి నల్గొండలో మరో అవకాశం ఇచ్చారన్నారు.

# రౌడీ "శివారెడ్డి"కి మేడిపల్లి సీఐ మెహర్బానీ






ఏర్పాటు చేసుకుని అందులో వాచ్ మెన్ ను పెట్టి కబ్జాలో ఉన్నారు. ఇదే క్రమంలో కొందరు వ్యక్తులు శనివారం నాడు సుమారు రెండు వందల మంది సదరు స్థలానికి చేరుకున్నారు. ఆ భూమి వద్ద పనిలో ఉన్న వాచ్ మెన్ పై దౌర్జన్యం చేస్తూ కాంపౌండ్ వాల్ లోనికి బలవంతంగా చొరబడ్డారు. సమాచారం అందుకొని అక్కడకు వెళ్ళి ప్రతిఘటించిన తమపై దౌర్జన్యానికి దిగారని, తాము రాయలసీమ వ్యక్తులం.. తమ జోలికి వస్తే ఒక్కడిని వదిలేది లేదూ అంటూ జీ.వీర శివారెడ్డి అనే వ్యక్తి భయభ్రాంతులకు గురిచేశారని బాధితులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేస్తే కనీసం స్పందించకపోగా దౌర్జన్యానికి పాల్పడినవారికి పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చారని, మా బాధను వ్యక్తం చేసినా పట్టించుకోలేదని బాధితులు వాపోయారు. ప్రస్తుతం తమ భూమిలో అక్రమంగా ప్రవేశించిన వ్యక్తులకు ఈ భూమి ఇలాంటి అధికారం లేదని, సర్వే నెంబరు కూడా పూర్తిగా తప్పని అన్నారు. దీనిపై గతంలోనే న్యాయ స్థానం, రెవెన్యూ అధికారులు, అప్పటి రంగారెడ్డి జిల్లా జేసీ వారి డాక్యుమెంట్లు జీపీఏ రద్దు చేసినట్లు ఉన్న ఉత్తర్వులను కూడా చూపించినా పోలీసులు పట్టించుకోవడం లేదని తెలిపారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ కమీషనర్ ను కలిసి వివాదస్పద భూమిలో ఎటువంటి నిర్మాణ అనుమతులు ఇవ్వకూడదని గత జూన్‌లో ఫిర్యాదు సైతం చేశారు. అయినప్పటికీ కాసులకు కక్కుర్తిపడిన అధికారులు ఎలాంటి దర్యాప్తు లేకుండా, తమ ఫిర్యాదును పరిగణలోకి తీసుకోకుండా నిర్మాణం అనుమతులు ఇచ్చారని, దీనిపై మరోసారి ఫిర్యాదు చేశామని, ఇప్పటికైనా నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని కోరారు. పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

### మేం ఎవరికి వత్తాస పలకడం లేదు :

**ఆర్ గోవింద్ రెడ్డి, మేడిపల్లి సీఐ**

భూ తగాదా విషయంలో మేం ఎవరికి అనుకూలంగా, వ్యతిరేకంగా లేము. అనుమతులు తీసుకుని చేపట్టిన నిర్మాణాలను అడ్డుకుంటున్నా రనే ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న అందరినీ శాంతింపచేశాం. వివాదాలు ఏమైనా ఉంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించాం.

## హయత్ నగర్ బంజారా కాలనీలో తగ్గని వరద నీరు



**హయత్ నగర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ, సుధీర్ కుమార్ కాలనీ, రంగనాయకుల గుట్ట, పరిసరాల కాలనీలు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీటి ప్రవాహం తగ్గకపోవడం తో బోట్ల సహాయం తో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న ఎన్‌డిఆర్ ఎఫ్ బృందాలు.....

ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్ లోని లోతట్టు ప్రాంతాలైన బంజారా కాలనీ, సుధీర్ కుమార్ కాలనీ, భగత్ సింగ్ నగర్, సత్తిరెడ్డి కాలనీ, రంగనాయకుల గుట్ట, పరిసరాల కాలనీలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోవడం జరిగిందని వారు తెలిపారు. సంబంధిత జిహెచ్ఎంసి, డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు సహాయక పనులను చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కాని అధికారులు ప్రజలకు మంచినీరు, భోజన వసతి కల్పించాలని వారు కోరుతున్నారు.

## రైతులకు అందుబాటులో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు

**వ్యవసాయ శాఖ పథకం కింద పెద్దనందిగామ, పర్సాపూర్ గ్రామాల ఎంపిక**

- సబ్సిడీ, ఉచిత విత్తనాలతో రైతులకు ప్రయోజనం
- మట్టి నమూనా, ఎఫ్‌పీఓ సభ్యత్వం తప్పనిసరి
- పర్సాపూర్ ఏఈఓ అశ్విని



కోదంగల్, సెప్టెంబర్ 22 ( జనంసాక్షి ) : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నీడెడ్ ఆయిల్స్-ఆయిల్ సీడ్స్ నేషనల్ మిషన్ (ఎన్ఎమ్ఈఓ-ఓఎస్) పథకం కింద పెద్దనందిగామ, పర్సాపూర్ గ్రామాలను ఎంపిక చేశారు. ఈ పథకంలో భాగంగా బ్లాక్ లెవల్ డెమోన్‌స్ట్రేషన్ (బీఎల్‌డీ) కోసం 25 హెక్టార్లు, వాల్యూ చైన్ క్లస్టర్ (వీసీసీ) కోసం 50 హెక్టార్లు కేటాయించారు. బీఎల్‌డీ రైతులకు వేరుశనగ విత్తనాలు కిలోకు రూ.50.66 సబ్సిడీతో అందుబాటులో ఉంటాయి. దీంతో 20 కిలోల బస్తాకు రైతులు కేవలం రూ.1280 చెల్లిస్తే సరిపోతుంది. వీసీసీ రైతులకు వేరుశనగ విత్తనాలు పూర్తిగా ఉచితంగా అందజేస్తారు. అలాగే, బీఎల్‌డీ రైతులకు వీసీసీ విత్తనాలను కూడా అందిస్తారు. విత్తనాలు పొందేందుకు రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, సంబంధిత సర్వే నంబరు యొక్క మట్టి నమూనా, ఎఫ్‌పీఓ సభ్యత్వ పత్రం తప్పనిసరిగా సమర్పించాలి. విత్తనాలు పొందాలనుకునే ప్రతి రైతు మట్టి నమూనా, కొడంగల్ ఎఫ్‌పీఓలో సభ్యత్వం రిజిస్టర్ చేసుకోవాలి.పర్సాపూర్ గ్రామంలో సెప్టెంబర్ 23న ఉదయం 10 గంటలకు జరుగుతుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మెరుగైన విత్తనాలతో నూనెగింజల ఉత్పత్తిని పెంచుకోవాలని ఏఈఓ అశ్విని విజ్ఞప్తి చేశారు.

## పాత కక్షలతోనే మహిళా దారుణ హత్య

**తాండూరు సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** పాత కక్ష్యలను మనుసులో పెట్టుకుని అత్తను హత్యచేసిన అల్లుడిని తాండూరు పట్టణ పోలీసులు రిమాండుకు తరలించారు. సోమవారం పట్టణ సీఐ సంతోష్ కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. ఆదివారం తాండూరు పట్టణం మల్లప్ప మడిగ వద్ద వాల్మీకీనగర్ కు చెందిన పిచ్చకుంట్ల పద్మమ్మ (40) హత్యకు గురైన సంఘటన తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి పద్మమ్మను ఆమె అల్లుడు తాండూరు మండలం చింతామణిపట్నం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల వెంకట్ అలియాస్ వెంకటయ్యగా గుర్తించారు. పాతకక్ష్య మనసులో పెట్టుకుని ఆదివారం మల్లప్ప మడిగ వద్ద ఉన్న పద్మమ్మను వెంకట్ వెంట తెచ్చుకున్న గొడ్డలితో ఆమె తలపై దాడి చేశాడు.పద్మమ్మ ఒంటిపై ఉన్న నల్లపూసల దండలు దొంగిలించి పరయ్యాడు. మృతురాలి కుమారుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సోమవారం ఉదయం చింతామణిపట్నంలో ఉన్న వెంకట్ ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి గొడ్డలి, 3 తులాల పుస్తెల తాడు, 1.2 తులాల బంగారు నల్లపూసల దండ, టీవీఎస్ మోటారు సైకిల్ ను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

## ల్యాండ్ రికార్డ్స్,సర్వే రికార్డులపై లైసెన్సు సర్వేర్లలకు శిక్షణ



**బొంరాస్ పెట్ సెప్టెంబర్ 22(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా శిక్షణ తీసుకుంటున్న లైసెన్స్ సర్వేలకు,సర్వే మరియు సంబంధిత రికార్డు తయారీ పై ప్రభుత్వ సర్వేయర్ మహేష్ కుమార్ శిక్షణ అందిస్తున్నారు. బొంరాస్ పెట్, దుద్యాల మండలాలకు సంభందించి బొంరాస్ పేట తహసిల్దార్ కార్యాలయంలో మొదటి విడత కింద 9 మందికి శిక్షణ ఇస్తున్నారు.భూ భారతి చట్టంలో పట్టా ల్యాండ్ మరియు అసైన్డ్ ల్యాండ్ ,ల్యాండ్ అక్యుజెషన్, డిమార్కెశాన్ ,మోకా పంచనామా, సాంకేతిక అనుసంధానం ఎలా తయారు చేయాలని అంశంపై శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ పూర్తయిన సర్వేలకు అసైన్మెంట్స్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వం నుండి లైసెన్స్ ను అందజేయనున్నారు. ఈ విధానం అమలుతో రైతులకు భూ సంరక్షణ, న్యాపరమైన ఆధారాలు,సేవలు అందుకోవడానికి చాలా వెసులుబాటు లభించనుంది.